స్వేచ్ఛ దినపత్రిక

# సూర్య

www.suryaa.com





## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 8 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 18


## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

పార్టీ లైన్ లోనే అందరూ పని చేయాలి

నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలి

మంత్రి దనసరి అనసూయ సీతక్క



2 లో



# మహా కుంభాభిషేకానికి అంకురార్పణ

ఐదు కలశాలతో త్రివేణి సంగమంలో గోదావరి జలాలను తెచ్చిన వేద పండితులు

గోమాత,గణపతి పూజలతో కార్యక్రమాలు ప్రారంభం

కుంభాభిషేక వీక్షణకు భక్తుల కోసం ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు

కుంభాభిషేకం ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం ఫిబ్రవరి07మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేకానికి శుక్రవారం అంకురార్పణ జరిగింది. ఉదయం 6 గంటలకు ప్రధాన రాజ గోపురం నుండి మేళ తాళాలతో, వేదమంత్రాలతో ,వేద పండితులు త్రివేణి సంగమం వద్దకు వెళ్లి 5 కళశాలలో పవిత్ర గోదావరి జలాలను కుంభాబిషేకం కోసం తెచ్చారు.ఉదయం 7.30 లకు గోమాత, గణపతి పూజలతో కార్యక్రమాలను అంకురార్పణ చేశారు. మధ్యాహ్నం 12.30గంటలకు మహా నివేదన అనంతరం ఉచిత ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 3.30 నుండి 6.30వరకు ప్రత్యేక పూజలు ,హోమాలు నిర్వహించారు. 7నుండి8

మిగతా 2లో..

దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో

## ఫుడ్ పాయిజన్

16 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

నలుగురు విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

గూడూరు పి హెచ్ సి లో చికిత్స

ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పరామర్శ



7 లో



## ఆందోళనలో ఆయిల్ ఫామ్ రైతులు

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జాడే లేదు...నేటికీ ఏర్పాటు కానీ కలెక్షన్ పాయింట్లు

ఫ్యాక్టరీ నిర్మాణం పై రైతుల్లో ఆందోళన... కొత్తగా సాగుకు ఆసక్తి చూపని రైతులు

రైతులకు సమాచారం అందించని కంపెనీ ప్రతినిధులు

తమని విస్మరిస్తున్నారని రైతుల ఆందోళన

జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని రైతుల వేడుకోలు

2 లో

## హనుమకొండ డిటిసి ఇంట్లో ఏసీబీ సోదాలు



5 లో

## అక్కకు ఆలయం నిర్మించిన సోదరులు

- రూ.20 లక్షలతో దేవుని ఆలయంలా గుడి నిర్మాణం
- ఘనంగా ఆలయ పునఃప్రతిష్టాపన
- ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్

2 లో



# ఆందోళనలో ఆయిల్ ఫామ్ రైతులు





ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) : ఆయిల్ ఫామ్ సాగును విస్తృతపరిచేందుకు ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంటే మలుగు జిల్లాలో మాత్రం ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు రైతులను ఆందోళన గురిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక సమావేశాల్లో అధికారులను ఆదేశిస్తున్న ములుగు జిల్లాలో మాత్రం ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. ములుగు జిల్లా వ్యాప్తంగా 2541 ఎకరాలలో రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు. ములుగు జిల్లాలో ఏటూరునాగారం మండలంలో 60 మంది రైతులు 160 ఎకరాలలో, గోవిందరావుపేట మండలంలో 130 మంది రైతులు 418 ఎకరాలలో, కన్నాయిగూడెం మండలంలో 12 మంది రైతులు 29 ఎకరాల్లో, మంగపేట మండలంలో 116 మంది రైతులు 427 ఎకరాలలో, ములుగు మండలంలో 140 మంది రైతులు 443 ఎకరాలలో, తాడ్వాయి సమ్మక్క సారలమ్మ మండలంలో 94 మంది రైతులు 238 ఎకరాలలో, వెంకటాపూర్ మండలంలో 79 మంది రైతులు 283, ఎకరాలలో వెంకటాపురం మండలంలో 46 మంది రైతులు 248 ఎకరాలలో, వాజేడు మండలంలో 49 మంది రైతులు 292 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారు. ఇందులో 2022-23లో 190 మంది రైతులు పామాయిల్ పై దృష్టి పెట్టగా 2024-2025 సంవత్సరంలో 286 మంది రైతులు పామాయిల్ సాగుకు ఆసక్తి చూపారు. అయితే గత మూడు సంవత్సరాల్లో పామాయిల్ సాగు గణనీయంగా పెరగాల్సి ఉండగా కంపెనీ ప్రతినిధుల సహకారం లేకపోవడం వల్లే జిల్లాలో పామాయిల్ సాగు రోజురోజుకు తగ్గిపోతుందని, రైతులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. మండలంలోని పసర గ్రామంలో ఐదు ఎకరాలలో పామాయిల్ సాగుచేసిన రైతు తిరిగి తన పొలంలో జామాయిల్ సాగు చేయడం కంపెనీ ప్రతినిధుల సహకార లేమికి అద్దం పడుతుంది. వరి పంటను, జామాయిల్ పంటను, అన్ని ప్రత్యామ్నాయ పంటలను వదిలేసుకొని పామ్ ఆయిల్ పంటపై ఉన్న మక్కువతో రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. ఉద్యానవన శాఖ అధికారులు, కంపెనీ ప్రతినిధులు రైతులకు అండగా నిలుస్తామని పలుమార్లు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను చైతన్య పరుస్తూ, మేమున్నాం అంటూ సమావేశాల్లో భరోసా కల్పించారు. దీంతో పెద్ద సంఖ్యలో రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి చూపారు. అయితే పామాయిల్ పంటను సాగు చేస్తున్న రైతుల్లో ఆందోళన రోజురోజుకు పెరిగిపోతుంది. సంవత్సరం క్రితం వరకు కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లో పర్యటించి పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని, జిల్లా వ్యాప్తంగా మూడు కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. గత నాలుగు నెలల క్రితం జిల్లా కలెక్టర్ ని కలిసి తమ గోడును వెళ్ళబోసుకుందామనుకున్న పామాయిల్ రైతులు కంపెనీ ప్రతినిధుల మాటలు విని ఆందోళన విరమించారు. అయితే గత ఆరు నెలలుగా కంపెనీ ప్రతినిధులు పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు అందుబాటులోకి రావడం లేదని, ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని చల్వాయి గ్రామంలో బండమీది కుమారస్వామి అనే రైతుకు చెందిన పామాయిల్ మరో రెండు నెలలు కోతకు వస్తున్నప్పటికీ ఇప్పటివరకు అధికారుల నుండి కానీ, ఆయిల్ ఫామ్ కంపెనీ నుండి గాని ఏ విధమైన సమాచారాలు అందడం లేదు. జిల్లావ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో మరో ఆరు నెలల కాలంలో పామ్ ఆయిల్ దిగుబడి ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో తాము పండించిన పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని దిక్కుతోచని దుస్థితిలో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కంపెనీ ప్రతినిధులు ఆచూకీ లేకపోవడం, ఫోన్ చేసిన పూర్తిస్థాయిలో సమాచారం రైతులకు అందించకపోవడంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది. ఇకనైనా ఉద్యానవన శాఖ అధికారులు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు రైతులకు భరోసా కల్పించకపోతే పామ్ ఆయిల్ రైతుల ఆందోళన మరింత ఉధృతమై ఉద్యమంగా మారే ప్రమాదం ఉంది. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి పామాయిల్ రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా పామాయిల్ సాగు చేస్తున్న రైతులు వేడుకుంటున్నారు.



## మహా కుంభాభిషేకానికి అంకురార్పణ

మొదటి పేజీ తరువాయి..

వరకు సాంస్కృతిక, కూచిపూడి నృత్యం,8 నుండి భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు వీక్షించే విధంగా ఎల్ఈడి స్క్రీన్ల ఏర్పాటు చేశారు. ఈ మహా కుంభాభిషేకం తో కాళేశ్వరం కు ఆధ్యాత్మికత శోభ సంతరించుకుంది. మహా కుంభాభిషేకం సందర్భంగా ఆలయాన్ని పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. కుంబాభిషేకం సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. నేడు శనివారం రెండో రోజు పూజా కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మంగపేట, ఫిబ్రవరి 7, సూర్య(మేజర్ న్యూస్):స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంకి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. పార్టీ లైన్ లోనే ప్రతి ఒక్కరూ పని చేయాలని, నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే తమ ధ్రుష్టికి తీసుకురావాలిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లి, మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని వివరించారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదని, పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని, పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని వివరించారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ. కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు



సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి సీతక్క అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య :జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రుల పర్యవేక్షకులతో సమావేశమై ఆసుపత్రుల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల లోకి నర్సంపేట వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రి విలీనం చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. నర్సంపేట టి హబ్ లో వైద్య పరీక్షల నిర్వహణ సక్రమంగా లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్లక్ష్యాన్ని వీడి, వైద్య పరీక్షలు చేసిన వెంటనే రిపోర్ట్ లు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమర్థవంతంగా వైద్యసేవలు అందేలా నిత్యం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని , రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, నర్సంపేట వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, పర్యవేక్షకులు స్వామి, ప్రొఫెసర్ కిషన్, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

# గోప్యంగా కొండంపల్లి డిక్లరేషన్ నోటిఫికేషన్ సమావేశం

**స్థానిక జర్నలిస్టులకు సమాచారం ఇవ్వని సింగరేణి రెవిన్యూ, అధికారులు**

**తమకు సంబంధం లేదని ఇరు శాఖల అధికారుల దాటవేత**

**ప్రభుత్వ కార్యక్రమాలను ప్రైవేటు కార్యక్రమాలుగా నిర్వహణ**

**లోపాలు బయటపడతాయనే సమాచారం ఇవ్వడం లేదా?**



గణపురం,ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలను ప్రైవేటు కార్యక్రమంలా సింగరేణి రెవెన్యూ, అధికారులు నిర్వహిస్తున్నా రు. భూపాలపల్లి ఆర్డీవో సింగరేణి జిఎం గణపురం తహసిల్దార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్న కార్యక్రమాన్ని కనీసం స్థానిక జర్నలిస్టులకు సమాచారం ఇవ్వకుండా గురువారం కొండంపల్లిలో నిర్వహించారు. సింగరేణి ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన కొండం పల్లిలో గురువారం గ్రామస్తులతో పెద్ద ఎత్తున డిఎన్ డిక్లరేషన్ నోటిఫికేషన్ పై సమావేశం నిర్వహించగా పైన తెలిపిన అధికారులందరూ పాల్గొన్నప్పటికీ మీడియాకు మాత్రం ఎవరు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. ఓసి త్రీ ప్రారంభ సమయంలో మాత్రం ప్రతి చిన్న కార్యక్రమానికి మీడియాను ఆహ్వానించి ఓసి త్రీ పరిసర గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించిన సింగరేణి అధికారులకు ప్రస్తుతం మాత్రం మీడియా కనిపించడం లేదు. సింగరేణి సంస్థతోపాటు రెవెన్యూ అధికారులకు బాధ్యత ఉన్నప్పటికీ వారు కూడా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. కొండపల్లి గ్రామ తరలింపు విషయంలో ఏమైనా లోపాలు బయటకు వస్తాయనే ఉద్దేశంతోనే మీడియాను దూరం పెడుతున్నారనే ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. సింగరేణి సంస్థకు ప్రత్యేకంగా మీడియాను కోఆర్డినేషన్ చేయడానికి ప్రత్యేకంగా సంక్షేమ అధికారిని నియమిస్తారు. ఒక గ్రామ తరలింపుకు సంబంధించిన సమాచారాన్ని ముందు రోజు సంబంధిత సింగరేణి సంస్థ గ్రూపులో సమాచారం ఇవ్వాల్సి ఉండగా తమకు సంబంధం లేదంటూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యే సంస్థలు సంబంధిత శాఖలు ప్రజలకు జాబుదారీగా ఉండాలనే విషయాన్ని అధికారులు మర్చిపోతున్నారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

నర్సంపేట, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని బాలికల పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పిల్లల మానసిక ఉల్లాసం కోసం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ మధురిమ హాజరై ఆటల పోటీలు ప్రారంభించి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ హర్షిత,స్కూల్ ప్రిన్సిపల్ కాంతారావు, సూపర్వైజర్ రమా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల ఉనికి కోసం బిఆర్ఎస్ నేతల ఆరాటం

**తాడిచర్ల - భూపాలపల్లి రోడ్డు కోసం మంత్రి కట్టుబడి ఉన్నారు**

**పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తకు రాలేదా**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్**

మల్హార్, ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం బిఆర్ఎస్ నేతలు ఆరాటపడుతూ తాడిచర్ల భూపాలపల్లి రోడ్డు నిర్మాణం పై మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్తశుద్ధి నిరుపించుకోవాలని చేసిన వాఖ్యలు అర్థరహిత ఆరోపణలని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాడిచర్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తాడిచర్ల నుండి కిషన్ రావుపల్లి అటవీ మార్గం ద్వారా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రోడ్డు నిర్మాణం పై మంత్రి కట్టుబడి ఉన్నారని అది తమ బాధ్యత అని అన్నారు. మీ నాయకుడు పుట్ట మధు రెండు మూడు బ్రిడ్జిలు కట్టి అభివృద్ధి చేశామని అనడం బిఆర్ఎస్ నాయకుల అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు ఐదు కోట్ల రూపాయలు ఎందుకు కేటాయించ లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే మా నాయకుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తు మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని మరి ముఖ్యంగా మల్హర్రావు మండల అభివృద్ధికి శాశ్వత ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. మీ నాయకుడు ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను దోచుకుని అభివృద్ధి చెందారే తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. స్థానిక



సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం బిఆర్ఎస్ ఉనికి కోసం ఆరాటం చేస్తున్నారని ఎన్నిప్రయత్నాలు చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మన్ ప్రకాష్ రావు, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మండల రాహుల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, తిర్రి సమ్మయ్య, కేసారపు చంద్రయ్య, సింగిల్ విండో కో ఆప్షన్ కట్కం శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, జక్కుల వెంకటస్వామి, అజ్మీర రాజు, మహేష్, మాజీ వార్డ్ సభ్యులు కుంట సది, మేనం సతీష్, ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బండారి నర్సింగరావు, రావుల ఆంజనేయులు, బీర్నేని దుర్గాప్రసాద్,పల్లెర్ల మధు, బూడిది రాజసమ్మయ్య, పులిగంటి అవినాష్ పాల్గొన్నారు.



## వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా అవసరం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి7 మేజర్ న్యూస్(సూర్య): టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బీమా కు సంబంధించిన పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు.ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్,జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్,బత్తుల సత్యం,సభ్యులు కౌడగాని మోహన్ రావు,నీరుటి శ్రీహరి,అడుప అశోక్, మంతెన సురేష్,అవినాష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి టెంపుల్ ద్వాజారోహణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట, ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట లోని స్థానిక వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ద్వాజారోహన శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా గుడి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని స్వామివారిని కోరుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాథరపు అశోక్,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి, బోద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుంకదువ్వ రంజిత్, మురహరి విజయ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కొంపెల్లి రాజేందర్,కాసుల నాగేంద్రబాబు, పొనుగోటి రవీంద్ర చారి, ఠాకూర్ విజయ్ సింగ్, నర్సంపేట ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, కాసుల నాగేంద్రబాబు యువ మోర్చా జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు పల్లకొండ శ్రీనివాస్, కార్తీక్, బన్నీ, అశోక్, ఆకుల హైమంత్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



### షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలి

### పలు పాఠశాలలను తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కురవి ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని, కురవి మండలం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాన్ని పరిశుభ్రంగా అందించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా పరిశీలించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా పిల్లలకు స్వచ్ఛమైన,రుచికరమైన ఆహారం అందించాలని వంటచేసే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు వండిన వంటలను కలెక్టర్ స్వయంగా తిని పరిశీలించారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత,



మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాల లోఎలాంటిఇబ్బందులుకలగకుండావార్డెన్లు,ప్రిన్సిపాల్ ,ఆర్సిఓ లు,నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### అన్ని సౌకర్యాలు కల్పించాలి

### పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కాళేశ్వరంలో కుంభాభిషేకం నిర్వహణ ఏర్పాట్ల పరిశీలన

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్: మహా కుంభాభిషేకం సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంభాభిషేక మహోత్సవాలు రంగ రంగ వైభవంగా ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కాళేశ్వర దేవస్థానంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యటించారు. 9వ న మహా కుంభాభిషేకం





ముగింపు కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రద్దీకి తగినట్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నుండి ప్రారంభమైన మహా పట్టాభిషేకం మహోత్సవాలు పండితుల మంత్రోచ్చారణల మధ్య అరుదైన ఘట్టానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన మహా పట్టాభిషేకం, కుంభాభిషేక పూజా కార్యక్రమాలు 9వ తేదీ ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ నేపథ్యంలో గోదావరి ఘాట్ వద్ద స్నాన ఘట్టాలు పరిశీలించిన కలెక్టర్, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మహేష్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో భూగర్భ నీటి వనరుల స్థాయి గుర్తించండి

**కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ అడిషనల్ సెక్రటరీ తారా**

**ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ**

**క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న**

**కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: నగరంలో భూగర్భ నీటి వనరుల స్థాయి గుర్తించాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఏం ఓ హెచ్ యు ఏ) అడిషనల్ సెక్రటరీ తారా అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఏం ఓ హెచ్ యు ఏ) ఆధ్వర్యం లో ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భం గా అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ గృహనిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఏం ఓ హెచ్ యు ఏ), కేంద్ర ప్రభుత్వ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ ఎస్ సి) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) సంయుక్త సహకారంతో దేశం లో 10 ఎంపిక చేసిన నగరాలైన విజయనగరం, భువనేశ్వర్ ఇటానగర్, బుర్ద్వాన్ కోర్బా, భోపాల్, వరంగల్, మైసూరు నాగ్పూర్ పట్టణాల్లో అమృత్ 2.0 కింద అక్విఫెర్ సస్టైనబిలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్ యొక్క మొదటి దశ ని ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని, నగరం యొక్క ఆధారిత శాస్త్రీయ డేటాబేస్ చొరవ తో అమృత్ నగరాల్లోని పట్టణ, పెరి-అర్బన్ ప్రాంతాల కోసం అంతరిక్ష-ఆధారిత శాస్త్రీయ డేటాబేస్ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా పట్టణ జలాశయాలను సమర్థవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలను చేపట్టడం, అమలు



చేయడం కోసం నిర్ణయాలు తీసుకోవాలని బల్దియా పబ్లిక్ హెల్త్ కు చెందిన ఇంజనీర్లు అర్బన్ ప్లానర్ల ద్వారా పోర్టల్ ను విస్తృతంగా ఉపయోగించి సమాచారాన్ని నమోదు చేయాలని మంత్రిత్వ శాఖ సూచించడం జరుగుతుందని అన్నారు. ఏం ఓ హెచ్ యు ఏ , ఎన్ ఆర్ ఎస్ సి లు ఎంపిక చేసిన 10 నగరాల కోసం కరపత్రాలను రూపొందించిందని ఇందుకోసం ఆయా నగరాల్లో వెంటనే అవసరమయ్యే భూగర్భ రీఛార్జ్ పాయింట్లను గుర్తించాలని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మ్యాప్లను సిద్ధం చేసుకోవాలని, త్వరలో అమృత్ 2.0 యొక్క షాలో అక్విఫర్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ కింద గ్రౌండ్ బ్రేకింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు, డి ఈ లు రంగా రావు, రాజ్ కుమార్ ,కార్తీక్ రెడ్డి పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సివిల్ పనులను వెంటనే పూర్తి చేయండి





**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**మెట్ల బావి వద్ద కొనసాగుతున్న పనుల పరిశీలన**

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 07 ,మేజర్ న్యూస్ సూర్య: సివిల్ సంబంధిత పనులను వెంటనే పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.వరంగల్ పరిధిలో గల మెట్ల బావి వద్ద కొనసాగుతున్న పనులను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు పనుల నిర్వహణ తీరును వివరిస్తూ నిర్దేశిత సివిల్ పనులను పూర్తి చేయడం జరిగిందని కేవలం గ్రిల్ ల ఏర్పాటు పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని వాటిని కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బావి ప్రాంతం లో పచ్చదనం పెంపొందించడానికి గ్రీనరీ పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ రాజ్ మార్ ,ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు



# సమయానుగుణంగా కార్యాలయానికి హాజరు కావాలి

**30 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: సమయానుగుణంగా కార్యాలయానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల సమాచార పౌరసంబంధాల శాఖ, విద్యా శాఖ, ఉద్యాన వన శాఖ, పంచాయతీ శాఖ, మత్స్య శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ, పట్టణ ప్రణాళిక శాఖ, సహకార శాఖ, చేనేత , జౌళి శాఖ, వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ, ఖజానా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ లను క్లుప్తంగా పరిశీలించి, హాజరు రిజిస్టర్ లలోని ఆయా శాఖల సిబ్బంది పేర్లను చదువుతూ వచ్చారా, లేదా అని తెలుసుకున్నారు. మొత్తం ఎంత మంది సిబ్బంది కార్యాలయానికి రాని వారి గురించి ఆరా తీశారు. సమయపాలనను తప్పనిసరిగా అనుసరించాలని, సిబ్బంది కదలికల రిజిస్టర్ ను నిర్వహించాలని తెలిపారు. హాజరు రిజిస్టర్ లను సక్రమంగా అమలు చేయాలని, సెలవు లేఖ ఖచ్చితంగా ఇవ్వాలని, సమయానికి కార్యాలయానికి వచ్చి హాజరు రిజిస్టర్ లలో మొదట సంతకం చేయాలని చెప్పారు. నిబద్ధత, అంకితభావంతో బాధ్యతాయుతంగా మెలగాలని, కార్యాలయాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.అదే విధంగా సమాచారం లేకుండా, సమయపాలన పాటించకుండా ఆయా శాఖల నుంచి మొత్తం 30 మంది గైర్హాజరు అయ్యారని, కార్యాలయానికి రాని వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ డిటిసి ఇంట్లో ఏసీబీ సోదాలు



హన్మకొండ టౌన్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ డీటీసీగా పని చేస్తున్న పుప్పాల శ్రీనివాస్ ఇంట్లో శుక్రవారం ఉదయం నుంచి ఏసీబీ అధికారుల సోదాలు చేస్తున్నారు. ఆదాయాన్ని మించి ఆస్తులు ఉన్నాయని ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఏకకాలంలో హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల శ్రీనివాస్ బంధువుల ఇళ్లల్లో కూడా సోదాలు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కనీస ధర లేక మిర్చి రైతుల విలవిల

**రైతు పంటల దోపిడీకి అడ్డాగా ఏనుమాముల మార్కెట్**

**కేంద్ర నూతన మార్కెటింగ్ చట్టం రద్దు చేయాలి**

**మిర్చికి క్వింటా కనీస మద్దతు ధర రూ.25 వేలు ప్రకటించాలి**

**మార్క్ ఫెడ్,నాఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

**సిండికేట్ గా మారుతున్న వ్యాపారులు**

**ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

**తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**



గీసుగొండ ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మార్కెట్ మాయాజాలంలో దోపిడి చేస్తూ నిండా ముంచుతున్నారని వ్యాపారుల కబంధహస్తాల్లో మార్కెట్లు నడుస్తున్నాయని వారికి మార్కెట్ అధికారులు అండగా నిలుస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్,తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం స్థానిక ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతుల పంటల కొనుగోలు పరిస్థితి, కనీస వసతులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్,సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ రైతుల పంటల దోపిడీకి అడ్డగా మారి రైతుల పంటలను చేస్తున్నారని వ్యాపారుల కనుసనల్లో మార్కెట్ వ్యవస్థ నడుస్తున్నదని వ్యాపారులందరు సిండికేట్ అయి వారి లాభాలను దృష్టిలో పెట్టుకొని పంటల ధరలను నిర్ణయిస్తూ జెండా పాట పెడుతున్నారని కనీసం ఆ జెండా పాట అయినా రైతులందరికీ ఉత్పత్తులకు వర్తింప చేయకుండా కుంటి సాకులతో మోసం చేస్తున్నారని తామే మార్కెట్ వ్యవస్థ అన్నట్లు వ్యవహరిస్తున్నారని వారికి మార్కెటింగ్ అధికారులు అండగా పిలుస్తున్నారని,రైతు సంఘాలు రైతులకు అండగా నిలవకుండా మార్కెట్ సందర్శించకుండా అనేక ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు.మిర్చి రైతులు ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండించి మార్కెట్కు తీసుకువస్తే అంతర్జాతీయంగా మిర్చి పంటకు డిమాండ్ ఉన్న ఎనుమాముల మార్కెట్లో మాత్రం కేవలం 13,400 రూపాయల క్వింటాకు జెండా పాట పాడి ఆచరణలో ఎనిమిది వేలకు మించి కొనుగోలు చేయడం లేదని దీంతో రైతులకు కూలీలకు సరిపడా డబ్బులు సైతం వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెటింగ్ చట్టాన్ని అమలు చేస్తే రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మార్క్ ఫెడ్,నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయించి కనీస మద్దతు ధర కింటాకు 25వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మార్కెట్లో కనీస వసతుల సదుపాయాలను మెరుగుపరచాలని మార్కెట్ దోపిడిని అరికట్టి,శాస్త్రీయ పద్ధతిలో పంటల ధరల నిర్ణయించాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మల కు మెమోరాండం ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్,సహాయ కార్యదర్శి గోనె రామచందర్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓదెల రాజన్న,జిల్లా కోశాధికారి ఊరటి హంసల్ రెడ్డి, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ ,జక్కుల అశోక్,అప్పనపురి నరసయ్య,మాలి ప్రభాకర్,పరిమళ గోవర్ధన్ రాజు,తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఊకంటి గోపాల్ రెడ్డి,లడె మోహన్ రావు,బొల్లు ఎల్లయ్య, రాములు,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై సమావేశం



కాళేశ్వరం ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్ సూర్య):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య, ఎంపీడీఓ, ఎంపీఓలు, కార్యదర్శులతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగనున్న మహా కుంభాభిషేకం కార్యక్రమాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎప్పటి కపుడు వ్యర్థాలు తొలగిస్తూ పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అత్యంత ప్రాముఖ్యత కలిగిన మహోత్సవ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని, భక్తులు మెచ్చేలా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కుంభాభిషేకానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, పరి శుభ్రత విషయంలో ఎలాంటి అలసత్వం, రాజీ పడొద్దని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. సమన్వయంతో పనిచేసి, కుంభాభిషేకం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓలు ప్రసాదు, వీరస్వామి, ప్రకాష్, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు చల్లా పరామర్శ

పరకాల ,ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. శుక్రవారం వారి స్వగ్రామమైన జాఫర్ గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరూరి రమేష్ ని పరామర్శించి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నాయకులు జక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






## సూర్య కథనానికి స్పందించిన సిపిఐ నేతలు

**సోషల్ మీడియాలో మాట్లాడిన వ్యక్తికి సిపిఐ పార్టీకి సంబంధం లేదు**

**విలేకరుల్లో పేదలు సైతం ఉన్నారు**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్**

ధర్మసాగర్ ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) ప్రైవేట్ వ్యక్తులను స్వాధీనం చేసుకున్న 24 గుంటల భూమి ప్రభుత్వానికే చెందుతుందన్న వార్తతోపాటు సోషల్ మీడియాలో నిరుపేదల ఇండ్లపై కన్నే సిన విలేకరులు అంటూ విలేకరులపై బురద చల్లారు అన్న విషయంపై సిపి పార్టీ సూర్య కథనానికి స్పందించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నోముల మోహన్ రెడ్డి కి సంబంధించిన 1058 సర్వే నెంబర్లో గతంలో సిపిఐ పార్టీ నాయకులు భూపోరాటం చేసి గుడిసెలు వేసుకున్నారు. ఆ గుడిసెల వద్ద సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీకి చెందిన వ్యక్తి తెలిసి తెలియని సమాచారంతో నిర్వహించి విలేకరులు ఈ స్థలాన్ని ఆక్రమించుకున్నారన్న విషయంతో సిపిఐ పార్టీకి సంబంధం లేదని వారు అన్నారు. నిరుపేదల ఇళ్లపై కన్ని చేసిన విలేకరులు అనే టైటిల్తో సోషల్ మీడియాలో హల్చల్గా మారిన వీడియో పట్ల వారు దృక్పంతిని వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను గౌరవిస్తామని వారు తెలిపారు. తెలిసి తెలియకుండా యూట్యూబర్ని పిలిపించి మీడియాపై బురదలతో సిపిఐ పార్టీ గాని నాయకులకు గాని కార్యకర్తలు గాని ఇలాంటి సంబంధం లేదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బట్టు మల్లయ్య, అంకుష్, వెంకటేష్, చిలుక బాబు, చిలుక దేవదాస్, సారయ్య, కొమురయ్య వెంకటయ్య ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణం గా మొక్కల పెంపకం



## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నర్సరీల్లో ఆకస్మిక తనిఖీ

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 07 ,మేజర్ న్యూస్ సూర్య: లక్ష్యానికి అనుగుణం గా మొక్కల పెంపకం చేపట్టాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా ఆధ్వర్యంలో సూర్య కుటీర్, వేస్ట్ సిటీ ప్రాంతాల్లో నిర్వహించబడుతున్న నర్సరీల్లో శుక్రవారం కమిషనర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టి మొక్కల పెంపకం తీరు ను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించు టకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు సరిపడా మొక్కలను ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా నర్సరీలో పెంచాలని తెలిపారు. ప్రజలకు అందజేయడానికి పండ్ల పూల మొక్కలను లక్ష్యం మేరకు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

గూడూరు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దామరంచ గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం రోజున ఫుడ్ పాయిజన్ వల్ల 16 మంది విద్యార్థులకు అస్వస్థత నలుగురు విద్యార్థులకు తీవ్ర స్వస్థత కావడంతో స్థానిక పిహెచ్సిలో చికిత్స అందించడం జరుగుతుంది కళాశాలలో మొత్తం 539 మంది విద్యార్థులు చదువుతున్నారని విద్యార్థుల కథనం ప్రకారం గురువారం సాయంత్రం స్నాక్స్ సమయంలో బొబ్బర్ల గుడాలను



రాత్రి భోజనంలో సాంబారు తో భోజనం చేసిన తర్వాత నిద్రపోయామని తెల్లవారుజామున కడుపునొప్పి వాంతులు విరోచనాల అవుతుండడంతో విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలుపగా వెంటనే మండల కేంద్రంలోని పిహెచ్సి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరుగుతుందని వారు అన్నారు ఈ విషయంపై వైద్యులను అడగగా నలుగురు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు ఈ విషయం తెలుసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యమున దామరవంచ గురుకులంలో



మెడికల్ క్యాంపు నిర్వహించి 59 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా 16 మంది విద్యార్థులకు నీరసంగా మామూలు విరోచనాలుగా ఉన్నట్లు గమనించి ఆ విద్యార్థులకు అక్కడే క్యాంపులో చికిత్స అందిస్తున్నారు విషయం తెలుసుకున్న వెంటనే మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి తానే స్వయంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ సర్కార్ విద్యకు పెద్దపీట వేస్తుందని కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చినట్టు తెలిపారు ఇప్పటికైనా గత ప్రభుత్వంలో వ్యవహరించినట్టుగా కాకుండా అధికారుల మార్పు అవసరమని ఆయన హెచ్చరించారు.








# పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

## బల్దియా అదనపు కమిషనర్ జోనా

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 07 ,మేజర్ న్యూస్ సూర్య: పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. బల్దియా పరిధి హంటర్ రోడ్ లో గల కాసం ఫ్యాషన్స్ యాజమాన్యం ఆస్తి పన్ను రూ.1109164 పన్ను చెల్లింపు కు చెందిన చెక్ ను సదరు యాజమాన్యం శుక్రవారం అదనపు కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లోని వివిధ వాణిజ్య సంస్థలు , గృహాలు వారి ప్రాపర్టీ పన్నులు విధి గా చెల్లించి కార్పొరేషన్ కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ,రెవెన్యూ అధికారి షెహజాది బేగం ,ఆర్ ఐ లింగమూర్తి తదితరులు తదితరులు పాల్గొన్నారు

# అక్కకు ఆలయం నిర్మించిన సోదరులు



మరిపెడ, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ (సూర్య):సోదరి అచ్చమ్మబాయికి సోదరులు ఆలయం నిర్మించి తోడపుట్టిన అనుబంధాన్ని చాటుకున్నారు. దేవత ఆలయంలా నిర్మించిన గుడిలో అక్క విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచారాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాలో శుక్రవారం చోటు చేసుకుంది. కథనం ప్రకారం..జర్పుల తండాకు చెందిన జర్పుల బాలు – లక్ష్మీ దంపతులకు 5 సంతానంలో ముగ్గురు కుమార్తెలు.ఇద్దరు కుమారులు.కాగా ఈ వారి సంతానంలోని అచ్చమ్మబాయి అనే పెద్ద కుమార్తె అనారోగ్యం క్షీణించి 20 ఏళ్ల క్రితం మృతి చెందింది.మృతి చెందిన బిడ్డ తల్లితండ్రుల కలలోకి రావడంతో పాటు ఆమెపై ఉన్న మమకారంతో తండా శివారులో ముందుగా చిన్న ఆలయం నిర్మించికుటుంబ సభ్యులు నిత్యం పూజలు చేసేవారు.అనంతరం ఆమె ఇద్దరు సోదరులు రంగానాయక్,మోహన్ నాయక్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. సోదరిని దేవతగా పూజిస్తున్న వారు అనుకున్నట్లుగా రూ.20 లక్షలతో దేవుని ఆలయంలా గుడిని నిర్మించి అచ్చమ్మబాయి విగ్రహాన్ని వేదపండితులు మధ్య ప్రతిష్టాంచారు.20 ఏళ్ల క్రితం చనిపోయిన సోదరికి ఇంత పెద్ద ఆలయం నిర్మించి ఆమెను దేవతలా కొలుస్తున్న సోదరులను చూసి రక్త సంబంధం ఎప్పటికి విడదీయరానిదని గుర్తుగా ఈ గుడి నిలుస్తుందని పలువురు అభివర్ణించారు.జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ప్రత్యేక పూజలుమండలంలోని బీచ్రాజుపల్లి గ్రామానికి చెందిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్,తండా పెద్దలు ఆలయ ప్రతిష్టామహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో భద్రు, బిక్కు, రామారావు, రామకృష్ణ, శంకర్,రామ్. కిషన్. సురేష్, హేమ. ఉపేందర్, రెడ్డి ,రాములు, సంతోష్,సురేష్,ప్రకాష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

### ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తిచేయాలి

### ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉపాధి హామీ పనులు, నర్సరీలపై ఏపీఓలు, సీఓలు, ఈసీ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను నాణ్యతతో చేయించాలని, ఈ నెల 15లోగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.అలాగే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని దినాలతో ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన పని రోజుల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. నర్సరీలలో విత్తనాలు నాటాలని, వాటికి నిత్యం నీటిని అందిస్తూ మొక్కలను పెంచాలని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో పెండింగ్ లో



ఉన్న బోరు బావులు, కాక్ పిట్స్, మురుగు కాలువల వ్యవస్థ, తదితరాలపై ఉపాధి హామీ పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరై కళాకారులతో కలిసి

### త్యాగరాజ కీర్తనను ఆలపించిన కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 07 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సంగీత, నృత్య కార్యక్రమాల్ని నిర్వహించారు. త్యాగరాజ ఆరాధన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా పాల్గొని హైదరాబాద్ నుండి వచ్చిన కళాకారులతో పాటు స్థానిక కళాకారులు, కళాశాల అధ్యాపక బృందంతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించారు.అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన పలువురు కళాకారులతో పాటు స్థానిక కళాకారులు పలు






త్యాగరాజ కీర్తనలు ఆలపించగా కలెక్టర్ తిలకించారు. స్థానిక కళాకారులతో పాటు హైదరాబాద్ కు చెందిన కళాకారులు త్యాగరాజ కీర్తనలను ఆలపించి సంగీత అభిమానులను అలరింపజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న కళాకారులందరికీ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులందరికీ స్వర్ణోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ నాఢ్గాడ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, అనుముల యోష , హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓని విజయ్, తదితరులతోపాటు కళాకారులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్: గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి గ్రీన్ ఫిల్ ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై గీసుగొండ మండలం ఉకల్, మచ్చాపూర్, గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రియాజుద్దీన్, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, టీం లీడర్ సంపత్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గ్రావెలను నిలుపుదల చేయాలి

### వాజేడు అఖిలపక్షం నాయకులు



వాజేడు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని రెవెన్యూ భూమిలో రెవిన్యూ, మైనింగ్ అధికారులు పర్మిషన్ ఇచ్చి ఉన్నారు. కానీ ఆ గుత్తేదారు మాత్రం వేరేచోట దాని పక్కనే పర్మిషన్ లేని భూమిలో గ్రావెల్ నవ్వుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, వాజేడు మండలానికి చెందిన గ్రావెల్ ఏటూరు నగరానికి తరలిస్తూ అందరిని బెదిరింపులకు గురి చేస్తున్నారని వెంటనే అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ నిలుపుదల చేసి చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం (బిఆర్ఎస్, సిపిఎం , కాంగ్రెస్) నాయకులు కలిసి వాజేడు తాసిల్దార్ కి మెమొరండం వమ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంతి బాబు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి మరియు జజ్జరి దామోదర్ పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



గణపురం రూరల్, ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుముల ఎల్ల స్వామి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు కాంగ్రెస్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ చిలువేరు ఉదయాకర్ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ డి పున్నం శ్రీకాంత్ రమేష్ మని సో లేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి నామినేషన్ కు తరలివెళ్లిన వరంగల్ టీఎస్ యుటిఎఫ్ నాయకులు




వరంగల్ ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామి నేషన్ దాఖలు చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి మద్దతుగా వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కామ్రేడ్స్ పెద్ద సం ఖ్యలో నల్గొండ జిల్లా కు బయలుదేరారు.కార్యక్రమంలో అధ్య క్షులు తాటికాయల కుమార్,ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు, కోశా ధికారి ఎస్.ఎ రావూఫ్, జిల్లా కార్యదర్శులు కే.రమేష్,పాక శ్రీనివాస్, కే.రవీందర్,గుండు కరుణాకర్,అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్,రఘురామయ్య, కేజీబీవీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేణుకచంద్ర శేఖర్, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్, ఉపేందర్, శంకర్ బాధ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ దాడులు

## 2 ల క్షల 23వేల 6వందల రూపాయల విలువ గల పిడిఎస్ బియ్యం స్వాధీనం

పరకాల, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: పిడిఎస్ బియ్యాన్ని అక్రమం గా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు నడికూడ మం డలం నర్సక్కపల్లి, పరకాల మండలం పోచారం గ్రామంలో దాడులు నిర్వహించి సుమారు 2 లక్షల 23 వేల 6వందల రూపాయల విలువ గల పిడిఎస్ బియ్యాన్ని , వాహనాలను సీజ్ చేసి పరకాల పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపారు. ఏసిపి తెలిపిన వివరాల ప్రకారం పరకాల మండలం పోచారం గ్రామంలో 26 క్వింటాళ్లు అనగా 67వేల 600 రూపాయల విలువ గల పిడిఎస్ బియ్యం అశోక్ లేలాండ్‌లో తరలిస్తున్న సమాచారం మేరకు దాడులు చేసి పిడిఎస్ బి





య్యాన్ని, కారు, అశోక్ లేలాండ్ వాహనాన్ని పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసిన ట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న సదయ్య, డ్రైవర్ అనిల్ ను పరకాల పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. విజయ్ పరారిలో ఉన్నారని చెప్పారు. అదేవిధంగా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 60 క్వింటాళ్ల అనగా 1లక్షల 56 వేల విలువ గల పిడిఎస్ బియ్యాన్ని వాహనాన్ని, మొబైల్ ఫోన్ ను సీజ్ చేసి పరకాల పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. నిందితులు పరారిలో ఉన్నారని పేర్కొన్నారు. దాడుల్లో ఎస్సై రాజు, ఆర్ఎస్ఐ భాను ప్రకాష్ లు పాల్గొన్నారు

# వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

రాయపర్తి, ఫిబ్రవరి 7(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య కూతురు జ్యోతిర్మయి - సందీప్,దుబ్బ తండా గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు దేదావత్ తార చందు కూతురు పల్లవి - సుధాకర్ ల వివాహా వేడుకలో శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నేత పరు పాటి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,లీతాకుల రంగా రెడ్డి,లెతాకుల మధుకర్ రెడ్డి,రాజబాబు,ప్రసాద్,సుధాకర్,చందు రాము, ఎల్లస్వామి, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే అరూరికి ఈగ మల్లేశం పరామర్శ

వర్ధన్నపేట,07ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు,బీజేపీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ ను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు. ఇటీవలే వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ మాతృమూర్తి అరూరి వెంకటమ్మ(90)






మృతి చెందారు.విషయం తెలిసిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం శుక్రవారం జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలోని అరూరి రమేష్ నివాసానికి చేరుకొని రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. ఆయన వెంట ప్రముఖ న్యాయవాది నరోత్తం రెడ్డి,సీనియర్ నాయకులు కరిమిల్ల సంపత్ రావు,అన్నమనేని దేవేందర్ రావు,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో కలెక్టరేట్లో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు.ఇటీవల తాను స్వయంగా తనిఖీ చేసిన వసతి గృహాలు, జిల్లా ఉన్నతాధికారులు, మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ వాటిని చక్కదిద్దుకోవాలని తెలిపారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హాస్టళ్ల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ చేపడుతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి , డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాల్ లు , హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



### తెలుగు వెలుగు నంది అవార్డు పొందిన అర్చకులు భాను ప్రకాష్ శర్మ ను సన్మానించిన ఎర్రబెల్లి మనోజ్

ఏటూరునాగారం. ఫిబ్రవరి 7మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో అర్చకులుగా పనిచేస్తున్నటువంటి ఎలా ప్రగడ భాను ప్రకాష్ శర్మ ఇటీవలే తెలుగు వెలుగు నంది అవార్డు పొందిన శుభ సందర్భంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో శుక్రవారం వారం రోజున ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్,ఏశిక బిక్షపతి అర్చకులు భాను ప్రకాష్ శర్మని శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కోశాధికారి చిందుకూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంకటరెడ్డి
### నర్సంపేటలో సిపిఐ కాలనీని సందర్శించిన చాడ, తక్కళ్లపల్లి

నర్సంపేట , ఫిబ్రవరి 07 ,మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ కేంద్రంలోని సిపిఐ కాలనీని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు తో కలిసి చాడ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని స్థానిక పేదలు చాడ వెంకట్ రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం చాడ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇస్తామని మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పేదలకు న్యాయం చేయాలని కోరారు. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించాలని, కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్కె బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపెల్లి మునిశ్వర్, అక్క పెళ్లి రమేష్, దండు లక్ష్మన్, నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, జిల్లా సమితి సభ్యురాలు పాలక కవిత, అయిత యాకోబు, మియాపురం గోవర్ధన్, ఎండి అక్బర్ పాషా, జన్ను రవి, చింతకింది కుమారస్వామి, బానోతు వీరు నాయక్, గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, వడ్లకొండ స్వామి, మమత, శైలజ, గుంటి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.





# అమెరికా దుశ్చర్యలపై ప్రధాని మోడీ నోరు విప్పాలి

### బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి




నర్సంపేట , ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: అమెరికా అధ్యక్షుడు డోనాల్ ట్రంప్ ఉన్నత విద్య కోసం వెళ్లిన భారత విద్యార్థులపై అక్రమ వలసలు అంటూ చేస్తున్న దుశ్చర్యలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మేరు సంఘం భవన్లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ విదేశీ ఉన్నత విద్య కోసం భారత దేశం అమెరికాతో స్నేహ సంబంధాలు కలిగి ఉందని, కానీ డోనాల్ ట్రంపు వచ్చిన తరువాత అక్రమ వలసలు అంటూ విద్యార్థులకు సంకెళ్లు వేస్తూ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం సరైనది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కులగణన,ఎస్సి వర్గీకరణ అమలు కోసం తీర్మానం పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన సరిగ్గా జరగలేదని, సర్వే నిష్పక్షపాతంగా దాపరికం ఉండకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణ అనేక పోరాటాలు చేస్తే సాధించిన వర్గీకరణ అని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేటట్టు చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో భూ పోరాటాలతో ఇళ్ల స్థలాల కోసం 8 ఏళ్లుగా సిపిఐ పార్టీ నర్సంపేటలో కొనసాగించిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలు గుడిసెలు వేసుకున్న ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాల పట్టాలి ఇచ్చి ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పేద ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలిచ్చి ఆదుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ హామీ లాగా రాష్ట్ర ప్రభుత్వ హామీ మిగిలిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఔట్సోర్సింగ్ లాంటి వారికి బకాయిపడిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

**ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై నిర్లక్ష్యం వీడాలి**

**: సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి నిర్లక్ష్యం చేస్తూ రెండో రాజధాని చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాజంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి తో కలిసి శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి చేసేందుకు గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు .

రెండో రాజధాని వరంగల్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఒరగబెట్టిందని, వరంగల్ అభివృద్ధి కావాలంటే ప్రణాళిక సిద్ధం చేసి విడుదల చేయాలన్నారు. వరంగల్ జిల్లా అభివృద్ధి చెందాలంటే ప్రాజెక్టులు పరిశ్రమలు రావాలని లేకుంటే సిపిఐ భవిష్యత్తులో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం పోరాటం చేస్తుందని తెలిపారు.

---

### ఎర్రబెల్లి దయాకర్ రావు నిరంకుశ వైఖరి కి నిరసనగా

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

### బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి,ఫిబ్రవరి 7(మేజర్ న్యూస్ సూర్య):ఈ రోజు ఉదయమే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో తన రాజీనామా విషయం చెప్పాననీ ఇప్పుడు సస్పెండ్ అనడం విడ్డురంగా వుందనీ బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో బిఆర్ఎస్ పార్టీలోకి రమ్మని పార్టీలో ఉన్నత పదవులు ఇస్తానని మాట ఇచ్చి దయాకర్ రావు బతిమిలాడిన విషయం పార్టీ లో అందరికి తెలుసని అన్నారు.అవసరం ఉంటే కాళ్ళు,అవసరం తీరాక జుట్టు పట్టుకోవడం ఎర్రబెల్లి నైజాం అని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. దయాకర్ రావును నమ్మి మోసపోయానని పార్టీలో తనకు ఎన్నో అవమానాలు జరిగిన పార్టీ కోసం కష్టపడి పని చేశానని అన్నారు. త్వరలో దయాకర్ రావు అవినీతి చిట్టాను బయటపెడతానని తెలిపారు.పార్టీ లో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు లేదని అన్నారు.అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్ లు మాట్లాడుతూ తాము బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

---

### కన్నాయిగూడెంలో బ్యాంకు ఏర్పాటు చేసి

# సేవలు అందించాలి




### బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయిగూడెం బీజేపీ మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలకేంద్రంలో బ్యాంక్ నిర్మాణం చేసి ప్రజలకు సేవలు అందేవిదంగా చూడాలని ములుగు జిల్లా సబ్ కలెక్టర్ మహేందర్ జి కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజునేత మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలం లో బ్యాంకు లేక పోవడం వలన ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు అదేవిదంగా గతం లో 1992ముందు కన్నాయిగూడెం లో ఉన్నా బ్యాంక్ ను భద్రత కారణం తో ఏటూరునాగారం మండలకేంద్రానికి తరలించి నాటి నుండి నేటి వరకు కన్నాయిగూడెం మండల ప్రజలకు బ్యాంకు సేవలు అందిస్తున్నారాని అన్నారు. కానీ కన్నాయిగూడెం మండలప్రజలు 40కిలోమీటర్లు నుండి వస్తే ఏటూరునాగారం బ్రాంచి లో నెట్వర్క్ లేకుండ ఉంటే 15రోజులు బ్యాంకు చుట్టూ తిరగడం వలన అనేక ఇబ్బందులకు గురివుతున్నారు. కాబట్టి కన్నాయిగూడెం మండలకేంద్రంలో బ్యాంకు నిర్మాణం చేసి ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు రైతులకు సేవలు అందేవిదంగా చూడాలని సబ్ కలెక్టర్ మహేందర్ జి కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

సబ్ కలెక్టర్ సాను కులాంగాస్పందించి కన్నాయిగూడెం మండలం లో త్వరలోనే బ్యాంకు సేవలు అందేవిదంగా చూస్తామని హామీయిచ్చారని అన్నారు. ఈ సమావేశం లో మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం మహిళా మోర్చా అధ్యక్షురాలు పానుగంటి సంగీత యువమోర్చా అధ్యక్షులు జనగాం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## కోట గుళ్ళ లో నందిగామ విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



గణపురం, (రూరల్ )ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలం నందిగామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా శుక్రవారం కోట గుళ్ళను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారికి కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల చరిత్రను వివరించారు. ఆలయ నిర్మాణం శిల్ప సంపదపై అవగాహన కల్పించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రాజకుమార్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం



కాళేశ్వరం ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య, ఎంపీడీఓ, ఎంపీఓలు, కార్యదర్శులతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగనున్న మహా కుంభాభిషేకం కార్యక్రమాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎప్పటి కపుడు వ్యర్థాలు తొలగిస్తూ పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అత్యంత ప్రాముఖ్యత కలిగిన మహోత్సవ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని, భక్తులు మెచ్చేలా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కుంభాభిషేకానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, పరి శుభ్రత విషయంలో ఎలాంటి అలసత్వం, రాజీ పడొద్దని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. సమన్వయంతో పనిచేసి, కుంభాభిషేకం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓలు ప్రసాదు, వీరస్వామి, ప్రకాష్, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాలు గొప్పవే



### లక్కమారి కాపు పెడరేషన్ ఏర్పాటుకు సహకరిస్తా

### కులాలకతీతంగా సమాజంలో ఒకరికొకరు గౌరవించుకోవాలి

### బీరన్న ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### బీరన్న దేవాలయం,లక్కమారి కాపు సంఘం భవన నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

గీసుగొండ ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలో ఉన్న వివిధ కులాలన్ని గొప్పవేనని, ఒకరికొకరు గౌరవించుకున్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని,రాజకీయాల కతీతంగా ఒకరికొకరు సహకరించుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న బీరన్న దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని,బీరన్న స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు.అనంతరం గంగదేవి పల్లి గ్రామంలో లక్కమారి కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్క మారి కాపు వారు వ్యవసాయ ఆధారిత కుటుంబాలపై జీవిస్తున్నారని, ఐకమత్యంతో ఉంటూ భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.లక్కమారి కాపు సంఘం ఫెడరేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తానని అన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని కులాలను ప్రోత్సహిస్తుందన్నారు.కార్యక్రమంలో గంగదేవి పల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లా రెడ్డి,లక్క మారి కాపు సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి బిల్లా సుధీర్ రెడ్డి సస్పెండ్



రాయపర్తి, ఫిబ్రవరి 7(మేజర్ న్యూస్ సూర్య):పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ తెలిపారు.

శుక్రవారం మండలంలోనీ దుబ్బ తండా గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలో భాగంగా పార్టీ అధిష్టానం మేరకు పార్టీ నుండి బిల్లా సుధీర్ రెడ్డి నీ బహిస్కరిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి,భాషబోయిన సుధాకర్, బండి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

### -మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేందర్.



కురవి ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని .మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేందర్ అన్నారు.శుక్రవారం కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ రాజేందర్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 94 పశువులు రాగా 49ఎదుకు రాని 32 దూడలకు నట్టల నివారణ మందులు 3గర్భకోశ వ్యాధులకు 10 పశువులకు సాధారణ చికిత్సలు జరిపారు. కార్యక్రమం లో జేవిఓ ఎ రేవతి వి ఏ సంధ్య , మహబూబాబాద్ ఏరియాగోపాలమిత్ర సూపర్వైజర్ కరిమిళ్ళ రఘువీర్ , గోపాలమిత్రులు భూక్య భాస్కర్, పిట్టల కృష్ణ, పశుమిత్ర సుజాత మరియు గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

### - ఆలయ శాశ్వత చైర్మన్ రఘురాంరెడ్డి

### - వైస్ చైర్మన్ నూకల ఆభినవ్ రెడ్డి



మరిపెడ,ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోనీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం బంగ్లా)లో ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఉదయం ఆలయంలో జరిగింది.ఆలయ శాశ్వత చైర్మన్,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,వైస్ చైర్మన్ నూకల ఆభినవ్ రెడ్డి,ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి, కార్యదర్శి మరియు కోశాధికారి ఉల్లి శ్రీనివాస రావు,కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వర్ రావు,వెంపటి, వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యనారాయణ,వెంపటి. కృష్ణమూర్తి,మచ్చా వెంకట నర్సయ్య,బోడ రూపా నాయక్,వెరమరెడ్డి నర్సింహారెడ్డి,తల్లాడ మురళి,ఉప్పల కృష్ణ మూర్తి,కొంపెల్లి. వేణుగాపాల్ రెడ్డి,గుండగాని బాబురావు,గూడూరు నాగేశ్వర్ రావు,వుల్లి విద్యారాణి,బూరుగు దిలీప్ కుమార్ చే ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.రామసహాయం సురేందర్ రెడ్డి నిర్ణయం మేరకు కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామనీ తెలిపారు.

# నులి పురుగుల నివారణ, అవశ్యకత పట్ల అవగాహన కల్పించాలి



### -జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలి

### -బలపాలపిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ స్రవంతి

కురవి ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ (సూర్య):ఈనెల 10 వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్యఆరోగ్యశాఖ,విద్యాధికారులు సమన్వయం తో పనిచేసేలా ఘనంగా నిర్వహించాలనిబలపాలపిహెచ్ సి వైద్యాధికారి స్రవంతి అన్నారు. శుక్రవారం బలపాల ఆరోగ్య కేంద్రం లో పారామెడికల్ సిబ్బందికి అంగన్వాడీ టీచర్లకు పాఠశాల సైన్స్ టీచర్లకు ఆశా కార్యకర్తలకు ఒకరోజు నులిపురుగుల నివారణ దినోత్సవంనంబంధించిశిక్షణకార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ రోజు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల చిన్నారులందరికీ అల్బెండజోల్ నోటి మాత్ర లు అందించాలని తెలిపారు. అర్హులైన పిల్లలకునోటి మాత్రను అందించాలని దీర్ఘకాలిక వ్యాధుగ్రస్థులకు, ఆయా వ్యాధులకు చికిత్సలో ఉన్న వాళ్ళకి నోటి మాత్రలు ఇవ్వకూడదని ఆమె అన్నారు .వారి వారి ఆరోగ్య స్థితిని బట్టి మరియు మిగిలిన పిల్లలకు మాప్ డే రోజున అందించాలని తెలిపారు. అనంతరం డోర్నకల్ సీడీపీఓ డోర్నకల్ అధికారి లక్ష్మి మాట్లాడుతూనులిపురుగులవలన పిల్లల శారీరిక ,మానసికఅభివృద్ధికు%శీ%టుపడుతుందనిఆమె అన్నారు.వీటివలన పిల్లలలో విషయ సంగ్రహణ అనేది దెబ్బతింటుందని , తద్వారా వారి అభివృద్ధి కి ఆటంకం కలుగుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి బహిరంగ మలవిసర్జన నివారించాలని కోరారు. నులిపురుగుల నివారణ నోటి మాత్రల ఆవశ్యకత గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు.కార్యక్రమ విజయవంతానికి గ్రామస్థాయిలో మహిళా సంఘాలు , యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని తెలిపారు . శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని, డాక్టర్ కరుణాకర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భద్రమ్మ , సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి , పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శోభ, హెల్త్ సూపర్వైజర్ ఏసు మని , పాఠశాల సైన్స్ టీచర్లు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర





### అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ముందుగా అర్చకులు గణపతి పూజ, మహా కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి, హోమాలు నిర్వహించి 11:44 నిమిషాలకు అమ్మవారి ప్రాణప్రతిష్ఠ చేశారు. అనంతరం అమ్మవారి కళ్యాణం జరిపించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి కల్యాణానికి బోనాలతో తరలివచ్చి పుస్తె, మట్టెలను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. నేడు గ్రామస్తులందరూ పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించాలని ప్రధాన పూజారి నాగిళ్ల కృష్ణమూర్తి శర్మ తెలిపారు. ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

# వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ నియామకం



హసన్పర్తి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య,వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ కమిటీ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు బి సురేష్ లాల్ అధ్యక్షతన శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం అర్ధశాస్త్ర విభాగంలో నిర్వహించారు. సమావేశంలో సంస్థ చేపట్టబోయే అనేక విషయాలను విస్తృతంగా చర్చించారు. సంస్థ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్వ ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలో కమిటీలు వేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అందులో భాగంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో నూతన కమిటీలను నియమించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు అధ్యక్షులుగా ఆచార్య రవికుమార్ వెల్దండి, ప్రధాన కార్యదర్శిగా పరుశరాములు మండల,మహిళా విభాగానికి అధ్యక్షులుగా సంయుక్త పొన్నాల, ప్రధాన కార్యదర్శిగా సరళ పగడాల ను నియమిస్తూ సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆచార్య బి సురేష్ లాల్ వారికి ఉత్తర్వులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థ నిబంధనలకు అనుగుణంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు చేపడుతామన్నారు. నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో పూర్తి కమిటీని ఏర్పాటు చేసుకుంటామన్నారు.సంస్థ తరపున ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావులతో త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, నాయకులు ఆచార్య కొక్కొండ విజయబాబు, ఘంటా రామిరెడ్డి, పొన్నాల రామ్మోహన్,కాజీపేట పురుషోత్తం, ప్రగల్లపాటి రాజ్ కుమార్, బిట్టవరం శ్రీమన్నారాయణ, మైస ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రొఫెషనల్ టాక్స్ (వృత్తి పన్ను) రద్దు చేయాలి



### బి ఆర్ టి యు వరంగల్

### జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల్లో కోత పెడుతున్న ప్రొఫెషనల్ టాక్స్ రద్దు చేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శుక్రవారం రోజున తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (బి ఆర్ టి యు అనుబంధ సంఘం )ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ ఆర్ ఐ సంపత్ కుమార్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో దళిత బహుజన బడుగు %అ%బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనులు చేస్తున్నారని వారి దగ్గర నుండి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయడం వలన ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందని అన్నారు. 15 వేల నుండి 20 వేల మధ్య వేతనం తీసుకునే కార్మికుడు దగ్గర నుండి నెలకు 150 రూపాయలు, 20వేల పైగా తీసుకునే కార్మికుల దగ్గర నుండి నెలకు 200 రూపాయలు చొప్పున వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, కార్మికులు గజ్జెల మహేందర్, అలువాల రాజు, మాదాసి ప్రవీణ్, పుట్టపాక రవీందర్, కొల్లూరి రంజిత్, గౌతం, పుష్ప ,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ఆధారితడిజిటల్ ఆంగ్ల బోధనతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం

### జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి

నెల్లికుదురు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య) ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ఆధారిత డిజిటల్ ఆంగ్ల బోధనతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలోడిజిటల్ ఆంగ్ల బోధనపై జిల్లాలోని 18మండలాలోనిఇద్దరు ఆంగ్ల ఉపాధ్యాయుల చొప్పున 40 మందికిప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరంరాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్లుగాభూక్య లచ్చు, రామ్మోహన్,నవీన్ కుమార్ లుపాల్గొని మాట్లాడుతూడిజిటల్ కంటెంట్ ఎల్ ఎం ఎస్(లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం),ఓపెన్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్ వంటిఅంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు.బోధనలోఆన్లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ల ఉపయోగం గురించివివరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఓఅండ్ సీఎం ఓ ఆజాద్ చంద్రశేఖర్,జిల్లా సైన్స్ అధికారి అప్పారావు,వివిధ మండలాల ఆంగ్ల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# కల్వల లో నేచురల్ ఫార్మింగ్ విధానంలో పంటల సాగు





### పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు....

కేసముద్రం,ఫిబ్రవరి 7:కల్వల గ్రామ శివారులో నేచురల్ ఫార్మింగ్ విధానములో వివిధ రకాల పంటలు సాగుచేసిన గంట దామోదర్ రెడ్డి పంట క్షేత్రాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల,మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తో కలిసి సందర్శించారు.రైతు గంట దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తమకు ఉన్న 11 ఎకరాల విస్తీర్ణంలో 22 రకాల పసుపు సాగుతో పాటు వివిధ రకాల పప్పు దినుసులైన పెసర, మినుములు,కందులు,నూనె గింజ పంటలైన, వేరుశనగ,తెల్ల నువ్వులు, వివిధ రకాల చిరుధాన్యపు పంటల సాగును,అదే విధంగా ఆరుతడి పంటగా వరి సాగు చేస్తున్నట్లుగా వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల మాట్లాడుతూ నేచురల్ ఫార్మింగ్ విధానంలో తక్కువ ఖర్చుతో సాగు చేసిన పంట క్షేత్రాలను, ఉత్పత్తులను పరిశీలించి నట్లు తెలిపారు.జిల్లాలో రైతు సోదరులు తక్కువ ఖర్చుతో సేంద్రియ సాగు నేచురల్ ఫార్మింగ్ సాగు పద్ధతులలో వ్యవసాయ పద్ధతులు అనుసరించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించాలని వారు కోరారు.అదేవిధంగా ఈ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు దేశీయ మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉన్నందున రైతు సోదరులు రసాయన పద్ధతులను తగ్గించి సేంద్రియ సాగు వైపు మొగ్గు చూపాలని వారు కోరారు. విపరీతమైన రసాయన ఎరువుల వాడటం వలన,భూమి కాలుష్యం,గాలి కాలుష్యం, నీరు కాలుష్యం ఏర్పడి మానవుల ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిపారు. అదేవిధంగా విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వలన వాతా వరణంలో విపరీతమైన మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరిగి, జీవ వైద్యానికి దారితీస్తుందని తెలిపారు.అనంతరం ఈ యాసంగి సీజన్ నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను ఆమె పరిశీ లించారు.రైతు ప్రాసెసింగ్ చేస్తున్నటువంటి, పసుపు కొమ్ములను గన్ని బ్యాగ్ లో ఉంచి పసుపు కళాయి ద్వారా ఉడకబెట్టుతున్న విధానాన్ని పరిశీలించారు.అనంతరం రైతు సాగు చేసిన పసుపు బంచ్ కొమ్ము తూకము 2 కేజీల 870 గ్రాములు ఉండడం గమనించారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారులు, రాజు,మోహన్, రైతులు పాల్గొన్నారు.

# కే టీ ఆర్ సేన జిల్లా ఇంచార్జి అధ్యక్షుడుగా వాంకుడొత్ తరుణ్ నాయక్



కేసముద్రం, ఫిబ్రవరి 7:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాకు చెందిన వాంకుడొత్ తరుణ్ నాయక్ ను కే టీ ఆర్ సేన మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి అధ్యక్షుడుగా నియమిస్తూ కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీలో చేసిన సేవలను గుర్తించి తనకు కెటిఆర్ సేన జిల్లా ఇంచార్జి అధ్యక్షుడుగా అవకాశం కల్పించిన మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ రవీందర్ రావు,సత్యవతి రాథోడ్,మాజీ ఎంపీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలుమాలోత్ కవితమ్మ,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, యువజన నాయకులు మురళీధర్ రెడ్డి,చిర్ర యాకాంతం గౌడ్, రఘువీర్ రాథోడ్,సాయి కృష్ణ,రాహుల్ నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కెటిఆర్ సేనను బలోపేతం చేస్తామన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేదాక ప్రజల తరపున కొట్లాడుతామన్నారు.తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని,మల్లోక్క సారి కేసీఆర్ ను ముఖ్యమంత్రి ని చేసే దాకా విశ్రయించబోమని తరుణ్ నాయక్ పేర్కొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా



నడి కూడ ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్: నడి కూడ మండలం రాయపర్తి గ్రామ వాస్తవ్యులు పున్నం ప్రమీల కుమారస్వామి దంపతుల కుమారుడు శ్రీకాంత్ వివాహ మహోత్సవ వేడుకలలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.
మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు .గుబిరే ఉమాదేవి - సుధాకర్ రావు దంపతుల కుమార్తె ప్రీతి వివాహవేడుకలో మాజీ ఎమ్మెల్యే చల్లా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుడు రవి తండ్రి దశదినకర్మకు హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం, ఫిబ్రవరి 07: గూడూరు మండలం రేగడి తండ,ముచ్చర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు బానోత్ రవి తండ్రి దశదిన కర్మ శుక్రవారం జరుగగా గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ప్రమార్శించారు.ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నరసయ్య, ఎర్రంశెట్టి అశోక్, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, బిఎస్పీ జిల్లా ఇన్చార్జి దార ప్రసాద్ రావు, బిఎస్పీ జిల్లా కార్యదర్శి గుగులోత్ నరేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, అడ్వకేట్ మోహన్ నాయక్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో ఆకస్మిక తనిఖీ



ఇనుగుర్తి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈనెల 4వ తారీఖున జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మూడు రోజులకే మళ్లీ అదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ప్రజారోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవీందర్ నాయక్ ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లకు తగిన వైద్యము అందించి వారికి వైద్య సలహాలు ఇవ్వాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధలు పెట్టి ఇంటింటికి తిరిగి వైద్య సేవలను అందిస్తున్న ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు మరియు వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. వైద్య రంగానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న పత్రిక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏదైనా సమాచారం కొరకు పత్రికా మిత్రులు వైద్య సిబ్బందిని సంప్రదిస్తే వారికి తప్పకుండా సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని వైద్య సిబ్బందితో అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భరతమాత మండల సమాఖ్యను సందర్శించిన లడక్ బృందం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని భరతమాత మండల సమాఖ్యను యుటీ లడక్ టీం శుక్రవారం సందర్శించింది. భరతమాత మండల సమాఖ్య రెండు సార్లు నేషనల్ అవార్డ్ సాధించిన సందర్భంగా సమాఖ్య ప్రగతిని 18 మంది సభ్యులతో కూడిన లడక్ బృందం పరిశీలించారు. ఈ మేరకు భరతమాత మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు పోలు రజిత అధ్యక్షతన ఆర్ జీ బి సమావేశం నిర్వహించారు. యు టీ బృందం సభ్యులు సమాఖ్య, సంఘాల పనితీరును తెలుసుకొని, రికార్డు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళల జీవనోపాధిని గూర్చి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రెయినర్స్ ఈసంపల్లి శ్రీనివాస్, సోమ వెంకట్రావ్, బేతి యాదగిరి, అదనపు డిఆర్డిఓ సుధీర్, డిపిఎం అనిల్, ఏపీఎం దేవానంద్ , సీసీలు నాగమణి,సతీష్, బాలసుందర్ తదితరులు ఉన్నారు.

## చిన్న ముప్పారం గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### గౌడ సంఘం గ్రామ అధ్యక్షునిగా కారుపోతుల సుమన్ గౌడ్.



ఇనుగుర్తి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన గౌడ సంఘం సమావేశంలో నూతన గౌడ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా కారుపోతుల సుమన్ గౌడ్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా గుండ్ల రామచంద్రు గౌడ్,ప్రధాన కార్యదర్శిగా కదిరి అశోక్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా గాడి పెల్లి బుచ్చయ్య గౌడ్,కారుపోతుల విటల్ గౌడ్,కారుపోతుల రాకేష్ గౌడ్,సుదగాని వెంకట రాములు గౌడ్,రథం ముత్తయ్య గౌడ్,చిర్ర మల్లికార్జున్ గౌడ్,సుదగాని రాజు గౌడ్,కొండ సంపత్ గౌడ్ లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా సుమన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి సహాయ శక్తుల కృషి చేస్తానని,తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశాడు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### - తహసీల్దార్ దొడ్డ సైదులు

మరిపెడ,ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్(సూర్య):క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసం లభిస్తుందని మరిపెడ మండల తహసీల్దార్ దొడ్డ సైదులు అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ జె ఆర్ ఎం డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ స్థాయి క్రీడలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడారంగంలో అత్యున్నత స్థాయిని చేరుకోవాలంటే మంచి నైపుణ్యం శారీరక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ బానోతు లకపతి నాయక్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారు మన కళాశాలలో క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వీరన్న నాయక్, యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధరావత్ రాజేందర్ నాయక్,



ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వీరన్న, దేవేందర్,నరేందర్,సురేష్, రాజా,ఉపేందర్,ప్రియాంక, భార్గవి,అనిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్థులను గాలికి వదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి





### దామరవంచ గిరిజన విద్యార్థుల ఫుడ్ పాయిజన్ పై విచారణ జరిపించాలి

### దామరవంచ గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు

గూడూరు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య )::మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ ద్వారా గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురై హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయాన్నీ తెలుసుకొని దామరవంచ గిరిజన గురుకులాన్ని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు సందర్శించే విద్యార్థులను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని భోజనశాలను హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ చాలా దయనీయంగా విధ్వంసానికి గురి అయిందని తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో నిరుపేద బడుగు బలహీన పేద మధ్యతరగతి విద్యార్థుల కోసం విద్యను పేద విద్యార్థులకు అందించాలని గొప్ప లక్ష్యంతో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించి పేద విద్యార్థుల విద్య కోసం పెద్దపీట వేశారని గతంలోఅనేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి మంచి విద్యతో పాటు నాణ్యతమైన ఆహారాన్ని అందించాలని వారు అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వ్యవస్థ పై సవతి తల్లి ప్రేమను వలకబోస్తూ రాష్ట్రంలో రోజుకో చోట సంక్షేమ గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు జరుగుతూన్నాయని నిరుపేద గిరిజన విద్యార్థులను గాలికి వదిలేసి కమిషన్ల కొరకు పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా వైఖరి మార్చుకొని విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులకు మంచి విద్య ఆరోగ్యాన్ని అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దామరవంచ గిరిజన గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నాణ్యతలేని ఆహారాన్ని అందించడంలో కొంత నిర్లక్ష్యం వహించడం వల్ల ఫుడ్ పాయిజన్ జరిగిందని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నత అధికారులను కోరారు. ఇలాంటి సంఘటనలు మరోసారి జరుగుతే విద్యార్థులు పక్షాన రాష్ట్ర ప్రభుత్వం పై కొట్లాడుతామని వారు హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్టీవీస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్, బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ధారావత్ భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాయితోజు దేవేంద్ర చారి, మార్నేని వెంకన్న,ప్రసాద్ ఎడ్ల వేణు,వెంకటద్రి, ప్రసాద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల శాపంగా మారింది



### మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత

గూడూరు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య ): కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల శాపంగా మారిందని మాజీ పార్లమెంటు సభ్యులు మాలోత్ కవిత అన్నారు, గూడూరు మండలం ధమరవంచ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం రోజున ఫుడ్ పాయిజన్ అయ్యి గూడూరు మండల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బారాస జిల్లా అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించి డాక్టర్ తో మాట్లడి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారుఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దాదాపుగా 50 పైగా విద్యార్థులు ఫుడ్ పోయిజాన్ వల్ల చనిపోయారని ,కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల శాపంగా మారిందని చిన్నారుల బంగారు భవిష్యత్తు బాటలు వేయాల్సిన గురుకులలు నరకానికి బాటలు వేసేలా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పైన నిప్పులు చెరిగారు,గిరిజన వెనుకబడిన విద్యార్థులు అధికంగా ఉండే ఆశ్రమ పాఠశాల నిర్వహణను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందనికాంగ్రెస్ పభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సంబంధిత శాఖ సంబంధించిన మంత్రులు అధికారులు ఆశ్రమ పాఠశాలలను సందర్శించి నాణ్యత లోపాలను సరిచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోభారాస నాయకులుబీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి ఆరే వీరన్నబొడ కిషన్ నాయక్ ముత్యం వెంకన్న గౌడ్ మహబూబ్ పాషా పాల్గొన్నారు.

## కొత్తకొండ ఆలయ మాజీ చైర్మన్ కు మంత్రి పరామర్శ



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య):కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా తల్లి మణెమ్మ ఇటీవల మరణించారు. కాగా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని చంద్రశేఖర్ గుప్తా ఇంటికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం వెళ్లి ఆయనతోపాటు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మంత్రితో పాటు సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మండలాధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, నాయకులు బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కార్యకర్తలు ఉన్నారు.

### న్యాక్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ తరగతులు

### హౌస్ వైరింగ్, ల్యాండ్ సర్వే కోర్సులు

### అసిస్టెంట్ డైరెక్టర్ పి అశోక్ కుమార్

హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య:నేషనల్ అకాడమిక్ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ పి అశోక్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు, ఎస్సీ కార్పొరేషన్ యందు ఎస్సీ కార్మికుల పిల్లలకు ఈ ఉచిత శిక్షణ తరగతుల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. మొదటిగా హౌస్ వైరింగ్ రెండవది ల్యాండ్ సర్వే కోర్సులను మూడు నెలలు ఉచిత శిక్షణ అందించి అనంతరం సర్టిఫికెట్ తో పాటు ప్రముఖ కంపెనీల్లో ప్లేస్మెంట్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉచిత మధ్యాహ్న భోజనంతో కూడిన ఈ శిక్షణ తరగతులు విక్టరీ ఐటిఐ కళాశాల కాజీపేటలో నిర్వహించబడతాయని, ఈ శిక్షణ తరగతులకు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు అర్హులని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 15 తేదీ లోబో విక్టరీ ఐటిఐ కాలేజీలో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. మరింత సమాచారం కొరకు పి అశోక్ కుమార్ 9963611239,9949684763 నెంబర్ల ద్వారా సంప్రదించగలరని కోరారు.

## లారీ, ఆటో ఢీ లారీ డ్రైవర్ పై కేసు నమోదు

మరిపెడ,ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్(సూర్య):లారీ,ఆటో ఢీకొనడంతో ఒకరికి గాయాలు కావడం తో లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు.వివరాలు ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం మేడదపల్లి గ్రామానికి చెందిన కొమ్మనబోయిన దేవయ్య, అతని భార్య చంద్రమ్మ, మనవరాలు బంక సమంత(13) ముగ్గురు కలిసి టీవీఎస్ 04 యుఏ 8089 గల ప్యాసింజర్ ఆటోలో పనిమీద మరిపెడ బంగ్లా కు వెళ్తూ ఉండగా ఎన్హెచ్ 563 మరిపెడ బంగ్లా శివారు చేరుకునే సమయంలో టాటా షోరూం దగ్గర తొర్రూర్ నుండి ఏపీ 31 టిఎఫ్ 6359 గల లారీ వేగంగా ఆటోను ఢీకొనడంతో సమంత కింద పడగా ఆమె తలకు బలంగా గాయాలు అయ్యాయి.ఆటో పూర్తిగా ధ్వంసం అయ్యింది.గాయాలు అయిన బాలిక ఆరోగ్యం సీరియస్ గా ఉన్నందున హైదరాబాద్ బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారని వారు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపాన్ని తొలగించొద్దు

### ఆర్డీవోకు ప్రజా సంఘాల వినతి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపాన్ని తొలగించవద్దని శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో రమేష్ రాథోడ్ కు వినతి పత్రం అందించారు. మెదక్, ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణ పనులు మండలంలో జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణలో అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపాన్ని మరోచోటికి తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయని, అంబేద్కర్ విగ్రహం చుట్టూ కూడలి అభివృద్ధి చేయాలని ఇటీవల పలువురు ప్రజాసంఘాల నాయకులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ముల్కనూర్ లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆర్డిఓ రమేష్ రాథోడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్డిఓ ను కలిసి అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపాన్ని కలిపి ముల్కనూరులో కూడలి సుందరీకరణ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాభిప్రాయం మేరకు జిల్లా కలెక్టర్, జాతీయ రహదారి పిడీ కి నివేదిస్తామని ఆర్డీవో రమేష్ రాథోడ్ తెలిపారు.ఇందులో నేషనల్ హైవే డి ఈ కృష్ణారెడ్డి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, చెప్యాల ప్రకాష్, మాడుగుల ప్రెస్ కొమురయ్య, మాడుగుల అశోక్, కొలుగూరి రాజు, మాట్ల వెంకటస్వామి, మాడుగుల గోపి, రేణిగుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, మండల సురేందర్, మాడుగుల సంపత్, అంబాల చక్రపాణి తదితరులు ఉన్నారు.

## అపార్ నమోదు సకాలంలో పూర్తి చేయండి





### కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారి,గుమ్మడి లక్ష్మీనారాయణ



కొత్తగూడ జనవరి 07 (మేజర్ న్యూస్ (సూర్య)పాఠశాలలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ‘అపార్’అత్యంతప్రధానమైనదని. మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాలలో శుక్రవారం రోజున ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం ఈ వో మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి ఆధార్ తో విద్యార్థి ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తయినప్పు డే విద్యార్థికి అపార్ నంబర్ కేటాయించబడుతుందన్నారు. అదే విదంగా విద్యార్థుల ప్రతిభకు సంబంధించిన గ్రేడింగులను సకాలంలో ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. అదే విదంగా విద్యార్థులలలో సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, ఆశ్రమ ఉన్నత బాల బాలికల ప్రధానోపాధ్యాయులు సారయ్య, రవీందర్ రెడ్డి, గాంధీనగర్ గురుకుల ప్రిన్సిపాల్ కల్పన, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది సరిత, ఉపేందర్, వెంకన్న,అశోక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ





నడి కూడ ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్:నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అకస్మిక తనిఖీ చేశారు .ఈ తనిఖీలో భాగంగా 10 వ తరగతి విద్యార్థులకు ఉదయం స్టడీ అవర్ సమయంలో పాఠశాలకు ఉదయం 8 :20 లకు పాఠశాలలోని విద్యార్థులతో సమావేశమై వేక్ అప్ కాల్స్ చేస్తున్నారా, ఎస్ ఎస్ సి స్పెషల్ టెస్టు పేపర్లు, మార్కుల లిస్టులను పరిశీలించారు. పాఠశాల ప్రార్థనా సమయంలో తమ సందేశాన్ని అందించారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యా యులతో సమావేశమై ఎల్.ఐ.పి మిడ్ టెస్ట్ గురించి, పదవ తరగతి విద్యార్థుల గురించి, ఏ ఏ పీ సి గ్రాంటులు, పాఠశాల గ్రాంటుల గురించి ఆరా తీశారు. విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల పని తీరు, ప్రయోగశాల పరిశీలించారు. గ్రంథాలయం రికార్డులు చూసి ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యా యులు దోంతుల శ్రీనివాస్ ఉపాధ్యాయులు బీయ, శివ చేతవ్, శ్రవణ్ కుమార్, సుబాని, జ్యోత్స్న,శారద, అశోక్ ఉపేంద్రలు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపుల కేసు నమోదు

మరిపెడ,ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్(సూర్య):వరకట్న వేధింపుల కేసుల్లో పంచాయతీ సెక్రెటరీ పై కేసు నమోదు చేసినట్లు మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు. పురుషోత్తమయి గూడెం కు చెందిన వంగూరు నాగలక్ష్మి (25) వైఫ్ ఆఫ్ హరీష్ ఔట్సోర్సింగ్ పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కొడకండ్ల మండలం నర్సింగాపురం గ్రామం కి చెందిన మట్టి హరీష్(35)సన్నాఫ్ యాదిగిరిమాదిగ ఆర్మీ క్లర్క్, పెద్దవాళ్ల సమక్షంలో వివాహం చేసినారు.వివాహ సమయంలో 15 లక్షలు,ఆరు తులాలు వరకట్నంగా ఇచ్చారు.తరువాత అమ్మ నాన్న,ఆడపడుచుల మాటలు విని అదనపు వరకట్నం కోసం వేధింపులకు గురి చేయగా వారిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినమని వారు తెలిపారు

### మెసెంజర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి
### సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత.
### మెసెంజర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షపతి



కేసముద్రం, ఫిబ్రవరి 7:తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయా ల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరుతూ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని ఆయన సొంత గ్రామమైన కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలోని తన ఇంటి వద్ద కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మెసెంజర్లు ఎదుర్కొం టున్న సమస్యలైన సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించెలా చూడాలని సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కోరారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్సీ లో పని చేస్తూ చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదిస్తున్న మెసెంజర్లకు వేతన సవరణ లో న్యాయం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ మేరకు సీఎం సలహా దారులు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మెసెంజర్లు రాష్ట్ర వ్యాప్తంగా 467 మంది తక్కువ సంఖ్యలో ఉన్నందున వారి సర్వీస్ ను గుర్తించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగ మెసెంజర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపబ డటానికి కృషి చేస్తామని, రెగ్యులరైజ్ చేయుటకు సీఎం కి విన్నవిస్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలిపారు.

### భార్యను చంపిన భర్తకు 8 ఏళ్ల జైలు శిక్ష

ధర్మసాగర్ ఫిబ్రవరి7( మేజర్ న్యూస్)బీభార్యను చంపిన భర్తకు ఎనిమిది ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్ రమేష్ బాబు శుక్రవారం తీర్పు ఇచ్చారు. 2019 సంవత్సరంలో భార్యను చంపిన కేసులో భర్తకు 5సంవత్సరాల తరువాత శిక్ష పడిందని తెలిపారు. ధర్మసాగర్ మండల స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామానికి చెందిన ఆలకుంట రాజు కు మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన ఆలకుంట గట్టమ్మ కు 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. 2019 ఆగస్టు 7వ రోజున తాగడానికి డబ్బులు అడగగా భార్యభర్తల మధ్య గొడవ జరిగిందని తేలిపారు.. ఈ గొడవలో నిందితుడు రాజు గట్టమ్మను మంచం పట్టెతో కొట్టి చంపి మెడలో ఉన్న బంగారు గొలుసు పట్టుకుని పారిపోయాడు. అప్పటి సిఐ సాదుల్లా బాబా కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరు పరిచారు. తొమ్మిదిమంది సాక్షులను విచారించిన కోర్టు నిందితుడిపై నేరం నిర్ధారణ కావడంతో నిందితుడికి 8సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ తీర్పుఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





### -బాల వికాస నీటి శుద్ధికరణ పథకం.
### -పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

సంగెం, ఫిబ్రవరి 07 (మేజర్ న్యూస్ సూర్య)సామాజిక స్పృహతో కుల మతాలకు అతీతంగా సామాజిక సేవా దృక్పథంతో బాలవికాస నీటి సుదీకరణ పథకం ద్వారా ఫ్లోరైడ్ రహిత నీటిని ప్రజలకు అందించడం అభినందనీయమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శు క్రవారం సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామంలో బాల వికాస వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.బాల వికాస వారి సేవలు అభినందనీయమని, పరకాల నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బాల వికాస కేంద్రంతో తనకు గత కొద్ది సంవత్సరాలుగా అనుబంధం ఉందని, వారు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు,మహిళలను చైతన్యమంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులను కృషి చేయడం,అలాగే కులాల మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలావికాస కేంద్రం ద్వారా రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా నిందితుడి అరెస్ట్




నర్సంపేట, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణం లో 87 వేల విలువచేసే 3.50 కేజీ ల గంజాయిని నిందితులను పట్టుకున్నామని టౌన్ సిఐ రమణమూర్తి తెలిపారు.నర్సంపేట పట్టణంలోని శాంతినగర్ కు చెందిన 1) నోముల హరిప్రసాద్ %ం/శీ% శ్రీనివాస్ ఫోటో గ్రాఫి పని చేస్తూ వచ్చే డబ్బులు తన జల్సాలకు సరిపోక సులువైన మార్గంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచన తో గంజాయి కొని దానిని అమ్మాలని, తన స్నేహితుడైన జక్కుల అజయ్ తో కలిసి ఒరిస్సా వెళ్లి గంజాయి తీసుకువచ్చి దాన్ని నర్సంపేట లో అమ్మే క్రమంలో పాకాల రోడ్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ దగ్గరలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై అరుణ్ ను చూసి వారిద్దరూ బైక్ వదిలిపెట్టి పారిపోతుండగా హరిప్రసాద్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. అతని వద్ద 3.450 %ఎస్త్ర% గంజాయి మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీన చేసుకున్నారు.దాని విలువ సుమారు 87,000 రూపాయలు ఉంటుంది అని తెలిపారు. అజయ్ పారిపోగ, హరిప్రసాద్ ను అదుపులోకి తీసుకుని ఇద్దరి పై కేసు నమోదు చేసామని తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ







### అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

తొర్రూర్ ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను శుక్రవారం, అడిషనల్ కలెక్టర్ వెంట ఆర్డీఓ గణేష్ ఎమ్మార్వో శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం కేజీబీవీ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉండడం చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని పిల్లల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. మున్సిపల్ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి . కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ.హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండు గంజాయి తో పాటు హశిష్ ఆయిల్ స్వాధీనం








**-ఇద్దరు నిందితులు అరెస్ట్**

**-వివరాలు వెల్లడించిన టౌన్ సీఐ దేవేందర్**

మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):ఎండు గంజాయి తో పాటు హశిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లుమహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతు జిల్లా కేంద్రం లో డబల్ బెడ్ రూం ఏరియా వద్ద టౌన్ ఎస్.ఐ విజయ్ సిబ్బంది తో కలసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమాస్పదంగా ఇద్దరు గంజాయి అమ్ముటకు ప్రయత్నిస్తున్న వారు ఇద్దరని అరెస్టు చేసి వారి వద్ద నుండి 274 గ్రాముల హశిష్ ఆయిల్ (గంజా తో తయారు చేసిన ద్రావణం )మరియు 126 గ్రాముల ఎండు గంజాయి ని పట్టుకొని వారి వద్ద నుండి 2 మొబైల్ ఫోన్స్ ,1000 రూపాయల నగదును జప్తు చేయడం జరిగింది. రామ చంద్ర పురం కు చెందిన షేక్ జానీ, గిరి ప్రసాద్ నగర్ నల్లా వరుణ్ అనే నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గంజాయి పట్టుకున్న అధికారులను సిబ్బంది ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ అభినందించారు.

# ప్రజా ప్రభుత్వంపై విమర్శలు సరికాదు

**-అభివృద్ధి చూసి ఓర్వలేక మంత్రిపై విమర్శలు**



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య):హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడాలని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. నియోజవర్గంలో అభివృద్ధి చేస్తుంటే మంత్రిపై తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు. గ్యారంటీలు అమలు కావడంలేదని మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్లు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతులకు రూ.5వందల బోనస్ అందించిన విషయం తెలుకొని మాట్లాడాలన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమం మొదలుపెట్టిందని తెలుసుకోవాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ అనేక పథకాలు తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జెల రమేష్, జక్కుల అనిల్, చిట్కూరి రామచంద్రం, తాళ్లపెల్లి సదానందం, మహమ్మద్ వలీ, భాష, గొల్లపెల్లి రవి, తాడూరి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కెఆర్





వర్దన్నపేట.ఫిబ్రవరి07(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్ తల్లి మహబూబి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, తుళ్ళ రవి, తీగల సునీత గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..